ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

యువజనాభ్యుదయము, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ - తేదీ 29.8. 2019 న విశాఖపట్నం లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహణ గురించి రూ.18.00 లక్షలు**(అక్షరాల** పద్దె**నిమిది** లక్షలు **రూపాయలు మాత్రమే) మంజూరు** – పరిపాలన ఉత్తర్వులు- జారీచేయడమైనది.

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (భా. సా) శాఖ

జీ. వో. ఆర్. టి సంఖ్య :256 తేది.29.08.2019

క్రింది వాటిని పరిశీలించండి

ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి వారి
లేఖ సంఖ్య. ఎ2/1182/2019, తేది. 24.07.2019 మరియు లేఖ సంఖ్య 28.08.2019

<u>ఉత్తరువు:</u>

ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ **వారి** పై నిర్దేశం లోని ప్రతిపాదనలు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట తేదీ 29.08.2019న విశాఖపట్నంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుటకు రూ.18.00 లక్షలు(అక్షరాల పద్దె**ని**మిది లక్షలు రూపాయలు మాత్రమే) మంజూరు చేస్తూ ప్రభుత్వం పరిపాలనా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

2. పైన తెలిపిన ఖర్చును దిగువ తెలిపిన ఖాతా నుండి భరించవచ్చును:

"2205 - కళ సంస్కృత – ఎం. హెచ్. - 102 - కళలు సంస్కృతి అభివృద్ధి – ఎస్. హెచ్. – 06 - కల్చర్ కమీషన్ - 310 - సహాయక గ్రాంట్ – 312 - ఇతర సహాయక గ్రాంట్లు"

3. ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి , విజయావాడ వారిని పైన మంజూరైన రూ.18.00 లక్షలు (అక్షరాల పద్దెనిమిది లక్షలు రూపాయలు మాత్రమే) డ్రా చేసి విజయవాడ విశాఖపట్నం లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుటకు అనుమతిoచడమైనది**.**

4. ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ వారు ఈ విషయంపై తగిన చర్య తీసుకొవలసినదిగా ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరుమీదుగా జారీ చేయడమైనది.)

కె . ప్రవీణ్ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

<u>ప్రతి:-</u>

ముఖ్య కార్యనిర్వహణాధికారి,

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ.

<u>నకలు ప్రతి:-</u>

ఆర్థిక (EBS-I.GAD-I.II) శాఖ

సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి**,** సచివాలయ శాఖ, వెలగపూడి.

డైరెక్టర్, ఖజానా మరియు చెల్లింపులు శాఖ, విజయవాడ.

అకౌంటెంట్ జనరల్**,** ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్**.**

//ఉతర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారిణి